ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
14 ఫిబ్రవరి
2025


# అష్టోత్తర శతఘటాభిషేకంతో ముగిసిన పాతగుట్ట బ్రహ్మోత్సవాలు

### ఉత్సవాల సక్సెస్ లో కీలక పాత్ర పోషించిన అధికారులు... జర్నలిస్టులకు సన్మానం

### నేటి నుండి ఆర్జిత సేవలు పునరుద్ధరణ







యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట ఆలయానికి అనుబంధ క్షేత్రమైన పాతగుట్ట(పూర్వగిరి) శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఉదయం నిర్వహించిన అష్టోత్తర శతఘటాభిషేకంతో గత వారం రోజులుగా జరుగుతున్న ఉత్సవాలకు ఆలయ అర్చకులు పరిసమాప్తి పలికారు. ఈ నెల 7న స్వస్తివాచనం, పుణ్యాహవచనంతో మొదలైన బ్రహ్మోత్సవాలు ఈ నెల 13న(గురువారం) చేపట్టిన అష్టోత్తర శతఘటాభిషేకంతో ముగిశాయి. ఆలయ ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, ఉప ప్రధానార్చకులు మాధవాచార్యుల అర్చకత్వంలో అర్చకులు, పారాయణికుల వేదపారాయణాలు, వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ అష్టోత్తర శతఘటాభిషేకాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఉత్సవాల ముగింపులో భాగంగా ఆలయ ముఖ మంటపంలో 108 కలశాలను వరుస క్రమంలో పేర్చి, 108 కలశాలలో ఫల, పుష్ప, రస, గంధ, జలానికి ప్రత్యేక పూజలు చేసి అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించారు. అనంతరం అట్టి మంత్రపూరితమైన జలంతో స్వామిఅమ్మవార్లకు అభిషేకం చేశారు. యజ్ఞాచార్యుల మూల, మూర్తి మంత్రాలు, సన్నాయి మేళతాళాల హోరులో స్వామిఅమ్మవార్ల అష్టోత్తర శతఘటాభిషేకాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు, ఏఈవోలు జూషెట్టి కృష్ణ గౌడ్, గజవెల్లి రమేష్ బాబు, రఘు, ఆలయ సిబ్బంది పాల్గొని పూజలు చేశారు.

#### ఉత్సవాల విజయవంతంతో వెల్లివిరిసిన ఆనందం

అడిషనల్ కలెక్టర్ దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించడంతో ఉత్సవాల నిర్వహణలోని వినూత్నమైన మార్పులు చోటుచేసుకున్నాయి తనకున్న మేధాశక్తితో ఒకవైపు మహా కుంభ సంరక్షణకు సిద్ధమవుతూనే పాతగుడ్డ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో కూడా దేవస్థానం కార్యనిర్వాణా అధికారి ఎన్ భాస్కరరావు విశేషమైన చొరవ ప్రదర్శించారు దీంతో ఉత్సవాలు విజయవంతమైన ఆనందం ఆలయ అధికారులు అర్చకులు జర్నలిస్టుల్లో వ్యక్తం అయింది ఇదే ఉత్సాహంతో మహాకుంభ సంరక్షణ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఈవో భాస్కరరావు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆలయ ఆఫీసర్లకు మహదాశీర్వచనం.. వేదబ్రాహ్మణులు, యజ్ఞాచార్యులు, పారాయణికులకు, పండితులకు పండిత సన్మాన కార్యక్రమాలు జరిగాయి.





#### జర్నలిస్టులకు ఘన సన్మానం

పాత గుట్ట బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు చూపిన చొరవకు దేవస్థానం కార్యనిర్మానాధికారి ఎన్ భాస్కరరావు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన స్వామివారి శాలువా ప్రసాదంతో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. రోమింగ్ న్యూస్ దినపత్రిక చీఫ్ ఎడిటర్ గొట్టిపర్తి భాస్కర్ ను కూడా శాలువా ప్రసాదంతో సన్మానించి అభినందనలు తెలిపారు ప్రతిరోజు విశేషమైన వార్తలతో పాటు ఎంతో రోమింగ్ న్యూస్ ఆయన ఈ సందర్భంగా అభినందించారు ఈ సందర్భంగా వెలుగు విలేకరి గొట్టిపర్తి ఉపేందర్,v6 నరేష్ ఇంద్ర, ఇతర విలేకరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో వారం రోజులుగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు.

#### నేటి నుండి ఆర్జిత సేవలు పునరుద్ధరణ

పాతగుట్ట నరసింహస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు, వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 3 నుండి తాత్కాలికంగా రద్దు చేయబడిన ఆర్జిత సేవలు, నిత్య, శాశ్వత, మొక్కు కల్యాణాలు, సుదర్శన నారసింహ హోమం వంటి పూజలు శుక్రవారం నుండి తిరిగి ప్రారంభం కానున్నాయి. గురువారంతో ఉత్సవాలు ముగియడంతో శుక్రవారం నుండి ఆర్జిత సేవలను తిరిగి పునరుద్దరించనున్నారు.





